తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము
Telugu Literary And Cultural Association

# ఆటవెలదులయ్య అమెరికాంధ్ర!

*Durgaprasad Varanasi*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

"చిత్తశుద్ధి లేని శివపూజలేలరా?"
అనుచు నడిగె నాడు అమర వేమ!
"చిత్తసుద్ధి లేని జీవితంబేలరా"
అనుచు నడిగెదేను "అమెరికాంధ్ర!"

చిత్తమందు నుంచు చిరకాల మిత్రుల
శ్రీనివాసు నుంచు చిత్తమందు
చిత్తమందు నిలుపు ముత్తమ ప్రవృత్తియే

అనుచు గోరెదేను "అమెరికాంధ్ర!"

విధివిధానమదియు విత్తవిధీనమ్ము
కాదు; విజ్ఞతందు, నీదు విద్య
లనిలువుండు నిత్యలబ్ధమగుచు
అనుచు తెలిపెదేను "అమెరికాంధ్ర!"

ఎంతవాడవైన ఎంతెత్తు కెగసినా
నేలజేరునట్టి కాలమందు
నిన్ను నీవెరుంగు నీతి నీవెరుగరా
అనుచు బోధ సేతు "నమెరికాంధ్ర!"

Post your comments on this article